www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# పేదలకు ఆర్థిక భరోసా సామాజిక పింఛన్ : ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం,జూలై01.అక్షర టైమ్స్:-** దేశంలో ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే పింఛన్ దారుల ఇల్ల దగ్గరికి వెళ్ళి పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తున్నది చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలో బుధవారం ఆయన ఇంటింటికి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటో తారీకు జీతం వచ్చినట్లు సామాజిక పెన్షన్ దారులకు అందుతోందన్నారు. పింఛన్ దారులకు ఆర్థిక భరోసా ఇస్తున్న ఒక పవిత్రమైన మంచి కార్యక్రమన్నారు. ఈ పవిత్రమైన యజ్ఞాన్ని చంద్రబాబు నాయుడు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారన్నారు. ఆయనే స్వయంగా ప్రతినెలా ఎక్కడో ఒక చోట వెళ్లి పెన్షన్ దారులను కలిసి వాళ్ళ ఆనందంలో పాలు పంచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఈ 25 నెలల కాలంలో ఎక్కడ కూడా ఒక్క విమర్శ కూడా లేకుండా లక్షల మందికి ప్రతినెలా క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ జరుగుతుంన్నారు. చంద్రబాబు నాయుడు దర్శనికత, పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పెద్దపీట వేస్తోందన్నారు. ఒక్క రాయదుర్గం పట్టణంలో ఈ రెండేళ్ల కాలంలో దాదాపు రూ.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరో నెల రోజుల్లో రూ2.5 కోట్ల విలువైన పనులు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పట్టణంలో ఎప్పుడు జరగనంత అభివృద్ధి, ఎన్నడు చూడనంత కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో జరుగుతుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒకవైపు పురపాలక శాఖ నారాయణ, మరోవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతోదికంగా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. రాయదుర్గం ప్రజల తరఫున వారికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ కార్యక

# 300 కుటుంబాలు,150 మంది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు

**బీసీ కాలనీ,హాస్టల్‌పై 33 కేవీ విద్యుత్ లైన్లు**

**మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన**

**వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు**

**పుట్టపర్తి,జూలై01.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీ, ప్రభుత్వ బీసీ హాస్టల్‌పై నుంచి వెళ్తున్న 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్లను వెంటనే తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్, కొత్తచెరువు టీడీపీ టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు కోరారు. బుధవారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయం నుంచి అనంతపురంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను పుట్టపర్తి విమానాశ్రయంలో కలిసి వలిపి శ్రీనివాసులు వినతిపత్రం అందజేశారు. సమస్య మంత్రికి వివరించి, వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిష్కారం చూపాలని కోరారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. కొత్తచెరువు టౌన్ బీసీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తుండగా, అదే ప్రాంతంలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో 150 మంది విద్యార్థులు ఉంటున్నారు. అయితే కాలనీ, హాస్టల్‌పైగానే ఏపీఎస్పీడీసీఎల్‌కు చెందిన 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్లు వెళ్లడంతో ప్రతి వర్షాకాలంలో ప్రజలు, విద్యార్థులు ప్రాణభయంతో జీవిస్తున్నారని తెలిపారు. భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచినప్పుడు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఊగిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. గతంలో పలువురు కరెంట్ షాక్‌కు గురికావడంతో పాటు షార్ట్‌సర్క్యూట్‌ల కారణంగా టీవీలు, ఫ్రిజ్‌లు, ఇతర విద్యుత్ పరికరాలు కాలిపోయి భారీ నష్టం వాటిల్లిందని వివరించారు. ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా శాశ్వత పరిష్కారం చూపలేదని తెలిపారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించాలని కోరారు. బీసీ కాలనీ పక్కనే 20 అడుగుల వెడల్పు రహదారి అందుబాటులో ఉందని, అక్కడ ఏడు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం ఇళ్లపై నుంచి వెళ్తున్న 33 కేవీ విద్యుత్ లైన్లను రహదారి వైపునకు మళ్లించే అవకాశం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో కాలనీవాసులు, హాస్టల్ విద్యార్థుల ప్రాణాలకు శాశ్వత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. బీసీ కాలనీ ప్రజలు, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి హైటెన్షన్ విద్యుత్ లైన్లను తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్‌ను వలిపి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.



# మంత్రి నారా లోకేష్ కు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొన్నటువంటి సమస్యల వినతి పత్రం అందజేసిన అపుస్మా జిల్లా అధ్యక్షుడు నాయుడు



**బుక్కరాయసముద్రం,జులై01.అక్షర టైమ్స్:-** అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి మన రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొన్నటువంటి సమస్యల గురించి వినతి పత్రాన్ని ఆయనకు సమర్పించారు ..అపుస్మ నాయకుల వినతిని విన్న మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తానని తెలియచేసారు .నారా లోకేష్ తో పాటు ఎం ఎల్ సి రాంభూపాలరెడ్డి కూడా ఉన్నారు .అపుస్మా జిల్లా అధ్యక్షులు నాయుడు, అపుస్మా రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి నారా లోకేష్ స్పందనకు కృతజ్ఞతలు తెలియచేసారు.

# ఆ రోజు సీఎం చంద్రబాబు కృషి ఈనాటి సెంట్రల్ యూనివర్సిటీ

**స్నాతకోత్సవ వేడుక సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రాష్ట్రపతి, గవర్నర్, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన సునీత**


**పాదయాత్ర గాయాలను ఎమ్మెల్యే సునీతకు చూపించిన మంత్రి లోకేష్**

**స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్న ఎమ్మెల్యే సునీత**



**అనంతపురం,జూలై01.అక్షర టైమ్స్:-** ఆ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే.. ఈ రోజు జిల్లాలో మనకు కనిపిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. అంతకుమందు స్నాతకోత్సవానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ తో సమావేశమైన సందర్భంగా ఆయన ఎమ్మెల్యే సునీతతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీద ఉన్న గాయాలను ఆమెకు చూయించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు కార్యకర్తలు షేక్ ఇచ్చినప్పుడు అయిన గాయాలు ఇవి అని చెప్పారు. ఆరోజు ప్రజలు, కార్యకర్తలు చూపించిన అభిమానం ఈ గాయాల రూపంలో జ్ఞాపకంగా నిలిచిపోయాయని లోకేష్ అన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆ రోజు స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంత మంది ప్రముఖుల మధ్య జరిగిన తొలి స్నాతకోత్సవ వేడుకలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ లాంటి గొప్ప వ్యక్తులు పాల్గొన్న ఈ స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఆనందం చూస్తుంటే.. చాలా సంతోషం వేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సెంట్రల్ యూనివర్సిటీని అనంతపురం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఆ రోజు ఎన్నిఅడ్డంకులు ఎదురైనా, సౌకర్యాలు లేకపోయినా యూనివర్సిటీకి తొలి అడుగు పడేలా చేశారన్నారు. ఈ రోజు ఇంత పెద్ద యూనివర్సిటీ జిల్లాలో ఉండటం ఇక్కడి యువత అదృష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ఈ సెట్ ఫలితాల్లో సువర్ణ భారతి కళాశాల విద్యార్థుల ప్రతిభ




**హిందూపురం,జూలై01.అక్షర టైమ్స్:-** ఈ సెట్ ఫలితాలలో హిందూపురం పరిధిలోని పూలుకుంట లో ఉన్న సుస్వర్ణ భారతి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులను సాధించి పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు పి అశోక్ 812వ ర్యాంక్, కే నవ్య శ్రీ 1787, కె ఆర్ దర్శిత 9512, జి పి వైష్ణవి 9623 ర్యాంకు లను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీలకంఠారెడ్డి, సెక్రెటరీ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి మరియు అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# భర్త మరణాంతరం జెట్టి సుబ్బమ్మకు రెండు నెలల్లోనే వితంతు పెన్షన్ మంజూరు



**నల్లచెరువు,జూలై01.అక్షర టైమ్స్:-** మండల కేంద్రంలోని విజయలక్ష్మి కాలనీలో నివాసముంటున్న జెట్టి చిన్నప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య సుబ్బమ్మకు కేవలం రెండు నెలల్లోనే వితంతు పెన్షన్ మంజూరైంది. బుధవారం తెదేపా నాయకులు ఆమెకు రూ.4,000 వితంతు పెన్షన్ అందజేశారు. భర్త మరణానంతరం సుబ్బమ్మకు వితంతు పెన్షన్ మంజూరు చేయించేందుకు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అవసరమైన చర్యలు చేపట్టారు. వారి కృషితో స్వల్ప వ్యవధిలోనే పెన్షన్ మంజూరై అందడంతో సుబ్బమ్మ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని, తమకు త్వరితగతిన పెన్షన్ అందేలా సహకరించిన ప్రభుత్వం,ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మహబూబ్ బాషా, గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో సొంత అల్లుడే మామను హతమార్చాడు



**తాడిపత్రి,జులై01.అక్షర టైమ్స్:-** పిల్లనిచ్చిన సొంత అల్లుడే మామను హతమార్చిన ఘటన తాడిపత్రిలో చోటుచేసుకుంది. గన్నెవారిపల్లి కాలనీకి చెందిన శంకరనారాయణరెడ్డి అల్లుడు సత్యనారాయణ కు అప్పుగా నగదు ఇచ్చాడు. పలుమార్లు ఇవ్వాలని, తన కుమార్తెను వేధిస్తున్నాడని రైల్వే కొండాపురం పోలీస్ స్టేషన్ లో ఆరోపణలపై జైలుకు వెళ్లాడు. మనసులో పెట్టుకున్న అల్లుడు సత్యనారాయణ, గోవర్ధన్ తో కలిసి ముఖం, చాతిపై పిడుగులు గుద్ది హత్య చేశారు. ఘటనపై దర్యాప్తు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరుకి వచ్చినట్లు తాడిపత్రి రూరల్ సీఐ సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.

# నందలపాడులో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

**316 మంది లబ్ధిదారులకు రూ.14.22 లక్షలు**

**కొత్తగా ఇద్దరికి స్పౌస్ పింఛన్లు**



**తాడిపత్రి,జూలై01.అక్షర టైమ్స్:-** తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలోని నందలపాడు ప్రాంతంలో మంగళవారం సామాజిక భద్రతా పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందలపాడులో ఈ నెల మొత్తం 316 మంది లబ్ధిదారులకు రూ.14,22,500 విలువైన పింఛన్లను పంపిణీ చేశారు. ఇందులో 242 మంది వృద్ధాప్య, వితంతు పింఛన్ లబ్ధిదారులు, 56 మంది వికలాంగుల పింఛన్ లబ్ధిదారులు, 8 మంది సింగిల్ ఉమెన్ పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. 4 గురు డీఎంహెచ్ఓ ప్రత్యేక పింఛన్ లబ్ధిదారులు, 6 మంది ఇతర పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు ఈ నెల కొత్తగా ఇద్దరికి స్పౌస్ పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఎమ్మెల్యే జె.సి. అష్మిత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శబ్బం, సిబ్బంది రామయ్య, రామాంజినేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# పునర్విభజనలో ఉద్యోగులకు అన్యాయం వద్దు.!

**స్పౌజ్,వితంతువులకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**డీఈఓకు వైఎస్ఆర్టీఏ వినతి**



**పుట్టపర్తి,జూలై01.అక్షర టైమ్స్:-** రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు అమలవుతున్న జిల్లాల పునర్విభజన, నూతన జోన్ల ఏర్పాటు ప్రక్రియను ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎలాంటి నష్టం కలగకుండా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని వైఎస్ఆర్టీఏ జిల్లా అధ్యక్షుడు పి.వి. రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనను సంఘం స్వాగతిస్తోందన్నారు. అయితే ఈ ప్రక్రియలో స్పౌజ్ కేటగిరీకి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించి భార్యాభర్తలు ఒకే జిల్లాలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. వితంతువులు, ఒంటరి మహిళల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేసి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సీనియారిటీ నష్టం జరగకుండా ఫీడర్ క్యాడర్‌ను ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఏడాది అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు చేపట్టగా విద్యాశాఖలో మాత్రం నిలిచిపోయాయని, ఉద్యోగుల పునర్విభజన పూర్తయిన వెంటనే పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. మున్సిపల్, కార్పొరేషన్ పాఠశాలల ఉపాధ్యాయులకు పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని, ఏ ఒక్క ఉద్యోగి, ఉపాధ్యాయుడికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ 20వ వర్ధంతి : సిపిఎం



**ధర్మవరం,జూలై01.అక్షర టైమ్స్:-** ధర్మవరం సిపిఎం పార్టీ కార్యాలయము నందు కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ 20వ వర్ధంతిని జరుపుకోవడం జరిగినది జంగాలపల్లి పెద్దన్న సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్ హెచ్ భాష పిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ మొదటి కమ్యూనిస్టు నాయకులతో కలిసి అనేక రకమైన ఉద్యమాలను కొనసాగించాడని 1923లో జన్మించి 2006లో జులై 1న జూలై తుది శ్వాసైటించడం జరిగినదని 1940లో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మూడు సంవత్సరాల జైలు జీవితం నాలుగు సంవత్సరాల అజ్ఞాతవాసం గడపడం జరిగినదని సిపిఎం వ్యవస్థాపక నాయకుల్లో ఒక్కరుగా పోలిట్ బ్యూరో సభ్యునిగా పని చేశారని 1982లో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారని 1991 నుంచి 97 వరకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని 1962 78లో రెండు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారని అదే విధంగా అనేక ప్రజాసంఘాల ఉద్యమాలను కొనసాగించాడని ముఖ్యంగా చేనేత వ్యవస్థ లో ఉన్న సమస్యల పైన చేనేత నాయకులు తో కలిసి ధర్మవరం ప్రాంతంలో కూడా అనేక పోరాటాలలో పాల్గొనడం జరిగినదని వారు ఈ సందర్భంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో జె.వి. రమణ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ లోకేష్ జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వీర పుట్టిన రోజు వేడుక

**గుంతకల్లు నియోజకవర్గ బడుగు బలహీన వర్ణాల ఆశాజ్యోతి**

**ప్రజల మనిషి ప్రజాసేవకుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు**

**పదవి కోసం కాదు.ప్రజల కోసం నడిచిన నాయకుడు**





**పామిడి,జూలై01.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లా మాజీ ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ పామిడి.వీరాంజనేయులు( వీరా) తన స్వగృహం నందు బుధవారం అభిమానుల నడుమ జన్మదినాన్ని ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని వీర తెలియజేశారు. అభిమానులు మాట్లాడుతూ కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిస్వార్థ సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న మా పామిడి వీరా కి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలగాలని, ప్రజల ఆశీస్సులతో మరెన్నో విజయ శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అభిమానులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ నిఖిత,భర్త చైతన్య, కర్నూలు ఎమ్మెల్సీ దంపతులు, జోజోడే కుమార్, కల్లూరు మాజీ సర్పంచ్ రాము,తదితర వైసిపి మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, బంధువులు, స్నేహితులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అవ్వాతాతలకు ఆప్యాయంగా పెన్షన్లు అందజేసిన టీడీపీ నాయకులు

**పెన్షన్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన**

**చినగాని నరసింహ యాదవ్**

**వృద్ధులు,వితంతువులు, వికలాంగులు,డయాలసిస్ రోగులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు పెన్షన్ల పంపిణీ**





**ముదిగుబ్బ,జూలై01.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం మద్దన్నగారిపల్లి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పెన్షన్ అందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, డయాలసిస్ రోగులకు రూ.10,000, బెడ్‌రిడెన్ లబ్ధిదారులకు రూ.15,000 చొప్పున పెన్షన్లు అందజేశారు. అవ్వాతాతలు, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. "మంచి ప్రభుత్వం -- మన ప్రభుత్వం -- కూటమి ప్రభుత్వం" అనే సందేశాన్ని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చార్జి చినగాని నరసింహ యాదవ్, గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు సూర్యప్రకాశ్ యాదవ్, స్కూల్ కమిటీ చైర్మన్ ఓబుళపతి, డీలర్ కృష్ణయ్య యాదవ్, బూత్ కన్వీనర్ రామాంజనేయులు, రాము, గోసి సిద్దయ్య, ఆంజనేయులు, వర్ర పుల్లయ్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెన్షన్లు అందుకున్న అవ్వాతాతలు, మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ప్రభుత్వ భూములపై నాయకుల డేగ కన్ను : సీపీఎం ఆరోపణ

**ప్రభుత్వ భూమిని పరిరక్షించాలంటూ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి**

**లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక**




**ముదిగుబ్బ,జూలై01.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం జేకేపల్లి రెవెన్యూ పరిధిలోని రాళ్ల అనంతపురం క్రాస్ వద్ద సర్వే నంబర్లు 33, 49, 50, 51లో ఉన్న ప్రభుత్వ భూమిపై కూటమి నాయకుల కన్ను పడిందని సీపీఎం, సీఐటీయూ, ఆవాస్ నాయకులు ఆరోపించారు. వారి వివరాల ప్రకారం, 2024 ఆగస్టు 18న అప్పటి తహసీల్దార్ అనుమతితో ఇల్లు లేని పేదలకు గుడిసెలు వేసేందుకు భూ పోరాటం చేపట్టగా, స్థానిక రాజకీయ నాయకులు, భూస్వాములు అడ్డుకొని పేదలపై దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని తహసీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా, సంబంధిత సర్వే నంబర్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. తమ విజ్ఞప్తి మేరకు 2024లో తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎఫ్‌ఎంబీ, అడంగల్‌తో పాటు సంబంధిత ఎండార్స్‌మెంట్‌ను అందజేశారని, ఆ రికార్డుల్లో ఈ భూములు ప్రభుత్వ భూములేనని, వన్-బి, 101 అసైన్‌మెంట్ ఇంటి పట్టాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే, 2026 జూన్ 28న కూటమి నాయకులు జేసీబీతో ఆ భూమిని చదును చేసే ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న కార్మికులు అడ్డుకున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని, వెంటనే చర్యలు తీసుకొని భూమిని కాపాడాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం, సీఐటీయూ, ఆవాస్ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, కో-కన్వీనర్ ముస్తఫా, అల్లా ప్రకాష్, ఖాదర్ వలీ, హాజీవలి, రహీం తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీతో పాటు స్వచ్ఛ పథం ప్రారంభం

**గ్రామ సమస్యలపై ప్రజలతో ముఖాముఖి**

**అభివృద్ధికి కార్యాచరణ: తుమ్మల మనోహర్**

**అభివృద్ధి అజెండా-స్వచ్ఛతకు నాంది**

**సంక్షేమం--పారిశుద్ధ్యానికిగ్రామ సమస్యలపై ప్రజలతో చర్చించిన నాయకులు**

**పరిశుభ్ర గ్రామ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని పిలుపు**






**ముదిగుబ్బ,జూలై01.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలోని ముదిగుబ్బ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నిర్ణీత కాల గ్రామసభ సమావేశం ప్రత్యేక అధికారి డి.ఆర్. మంజులాదేవి అధ్యక్షతన జరిగింది. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలుపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమల ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరై గ్రామ సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అధికారులతో చర్చించారు. అనంతరం నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తదుపరి గ్రామంలో స్వచ్ఛ పథం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, తడి--పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే అలవాటు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు తుమ్మల సూరి, డిప్యూటీ ఎంపీడీఓ (ఎస్‌జీఎస్‌డబ్ల్యూఎస్), ప్రత్యేక అధికారి డి.ఆర్. మంజులాదేవి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. నారాయణస్వామి, ఏపీఎం హేమలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, ఏపీఓ గోపాల్, పారిశుద్ధ్య కార్మికులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. అధికారులు, నాయకులు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పెద్దపీట

# విద్యార్థి సమస్యల పరిష్కారమే లక్ష్యం

**జూలై 6 ధర్నాను జయప్రదం చేయండి**

**కదిరిలో ఎస్ఎఫ్ఐ ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ**

**విద్యార్థులకు పిలుపు**



**కదిరి,జూలై01.అక్షర టైమ్స్:-** విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జూలై 6న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కదిరి పట్టణంలో ధర్నాకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఈ ధర్నా ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో చదువు పూర్తయిన విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి తెచ్చి మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, మెస్ చార్జీలు పెంచకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. హాస్టల్ విద్యార్థులకు నెలకు రూ.3,000 మెస్ చార్జీలు అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై 18 రోజులు గడిచినా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడం బాధాకరమన్నారు. అలాగే సత్యసాయి జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తయినా జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీని కూడా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 6న పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్, కుమార్, తేజస్సు, ఆంజనేయులు, సందీప్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లో పాల్గొన్న ఎక్స్ మైనారిటీ అధ్యక్షుడు గుజిరి కాజా



**గుంతకల్,జూలై01.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజక వర్గం ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గుజిరి కాజా మాట్లాడుతూ ఈరోజు 22 వ వార్డ్ నందు గల గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు 22 వ వార్డ్ నందు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగినది అలాగే ఉదయం వార్డు మొత్తం తిరిగి పెన్షన్ కార్యక్రమం పూర్తి అయ్యింది. ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ ఇన్చార్జి.ఎక్స్ కౌన్సిలర్,గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్,ఎక్స్ జిల్లా మైనారిటీ ఆధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, కె వలి భాష ,వి.రహంతుల్లా, గుజిరి సేపుల్ల, కొలిమి రామాంజనేయులు,గుజిరి సురేష్,సిబ్బంది అధికారులుతో పెన్షన్ పంపిణీ చేయడం జరిగినది ఇందులో కూటమి సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశాము

**ఎంఈఓ లు రాజేశ్వరి దేవి,గోపాల్ నాయక్**



**ధర్మవరంజులై01.అక్షర టైమ్స్:-** ప్రభుత్వ, జిల్లా కలెక్టర్, డీఈఓ ఆదేశాల మేరకు జూన్ 22వ తేదీనే మండల పరిధిలోని గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలకు, పట్టణములోని పాఠశాలలకు పూర్తి దశలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై మాసాంతం లోపు పాఠ్యపుస్తకాలు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు. రూరల్, పట్టణం లోని 75 ప్రాథమిక పాటశాలల్లో 15,112 పుస్తకాలను, అదేవిధంగా యూపీ స్కూల్ అనగా ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు గల 25 పాఠశాలల్లో 23,469 పాఠ్యపుస్తకాలు, 9వ, పదవ తరగతి గల 20 పాఠశాలల్లో 13,457 పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మీద పాత విద్యార్థులు తప్ప, కొత్తగా చేరిన వారికి ఇంకను ప్రభుత్వము నుంచి పాఠ్యపుస్తకాలు రాలేదని, ఇండెంట్ పెట్టడం జరిగిందని వారు స్పష్టం చేశారు. కావున తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్లు గమనించాలని తెలిపారు.

## క్యాలెండర్ లో డేట్ మారకముందే 100శాతం పింఛన్ల పంపిణీ చేస్తున్నాం

**ఇది సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఘనత**

**పింఛన్ల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పాములాయి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేసిన సునీత**



**అనంతపురం,జూలై01.అక్షర టైమ్స్:** క్యాలండర్ లో 1వ తేది డేట్ మారకముందే 100శాతం పింఛన్ల పంపిణీ పూర్తవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి పంచాయతీలోని పాములాయి గ్రామంలో ఆమె ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేశారు. ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నారా.. ఎవరైనా ఇబ్బంది పెడుతున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. తమకు 1వ తేది ఉదయం 10గంటల లోపే ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందజేస్తున్నారని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పేద వర్గాల పట్ల ఈ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని కష్టాలు ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచారన్నారు. అంతే కాకుండా గ్రామంలో కింది స్థాయి నాయకుని దగ్గర నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం అవుతున్నారన్నారు. త్వరలోనే అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు వస్తాయని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా తొలగించిన వాటిని కూడా పునరుద్ధరిస్తామని.. ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# పామిడిలో డాక్టర్ల దినోత్సవం



**పామిడి,జూలై01.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి ప్రభుత్వ ఆసుపత్రి యందు బుధవారం డాక్టర్ల దినోత్సవాన్ని విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. డాక్టర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక టి సి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్సిసి విద్యార్థులు మరియు ఎన్సిసి ఉపాధ్యాయులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యాధికారి శివకార్తీక్ రెడ్డి,డాక్టర్ మహేష్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామ్ కుమార్,ఎన్సిసి ఉపాధ్యాయుడు రామాంజనేయులు మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి వైద్యులు శ్రీమన్నారాయణతో సమానమని, కంటికి కనిపించే దేవుళ్ళు డాక్టర్లనని, పోయే ప్రాణాలు నిలిపే శక్తివంతుడు వైద్యులు అన్నారు. మానవ రూపంలో సేవలు అందిస్తున్న వైద్యుడు నారాయునితో సమానమని అందుకే పెద్దలు వైద్యోనారాయణ హరి అన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివకార్తీక్ రెడ్డి, మహేష్,కమలాధర్,హెడ్ నర్స్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్, ఎన్సిసి విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో పారిశుద్ధ్య కార్మికులకు 23వ విడత 2000 సహాయం చేసిన సింహా




**పామిడి/గార్లదిన్నె,జూలై01.అక్షర టైమ్స్:-** గార్లదిన్నె మండలం పరిధిలోని కల్లూరు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల 1వ తేదీన వారి కష్టానికి ప్రతిఫలముగా ఎగువపల్లి సింహా 2000 రూపాయలు వితరణగా ఇస్తున్నాడు. ఇందులో భాగంగా కార్మికులకు సదా మీ సేవలకు ముగ్ధులై బుధవారం 23వ విడతగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింహ మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయినా కల్లూరు గ్రామంలో వారి ఆరోగ్యాలను, కుటుంబ సమస్యలను లెక్కచేయకుండా నెలంతా రోడ్లు డ్రైనేజీలు పరిశుభ్రతపరుస్తూ దోమలు ఈగలు కీటకాలు పురుగులు జీవించకుండా పరిశుభ్రంగా ఉంచుతూ తడి పొడి చెత్తను ఎప్పటికప్పుడు గ్రామానికి ప్రజలకు దూరం చేస్తూ బీచింగ్ పౌడర్, ఫినాయిల్ లాంటి పిచికారి చేస్తూ విధులు నిర్వహిస్తున్న వారశుద్ధ్య కార్మికులకు ఎంత ఇచ్చిన తక్కువేనని నాకు ఉన్నంతలో నా కష్టార్జితం చేత పారితోషకముగా ఇస్తున్నానన్నారు.

## కదిరి పట్టణ 8వ వార్డులో లబ్ధిదారులుకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**కదిరి,జూలై01.అక్షర టైమ్స్:-** కదిరి పట్టణంలోని 8వ వార్డులో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు వార్డు ఇన్‌చార్జ్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల తెల్లవారుజామునే పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడం, లబ్ధిదారుల ఇంటి ముంగిటకే సేవలు అందించే విధానాన్ని అమలు చేయడం ప్రజా సంక్షేమంపై ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.3 వేల పెన్షన్ అమలుకు ఐదేళ్ల సమయం పట్టిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచి హామీని నిలబెట్టుకుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని తెలిపారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారని పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఖాసిం వలి, ఎస్సీ సెల్ నాయకులు పిచ్చిలి శంకర్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్,జూలై01.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం నగరంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవం సందర్భంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కి మరియు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి .నారా లోకేష్ కి పుష్ప గుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికిన గుంతకల్లు నియోజకవర్గం. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అందరూ ఎమ్మెల్యేలను మంత్రులను చూసి పలకరించి ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో స్థిర సాయి దేవతగా మారిన డాక్టర్ పత్తి హిమబిందు




**గుంతకల్,జూలై01.అక్షర టైమ్స్:-** ప్రతినిధి గుమ్మనూరు హరి వైద్యుల సేవలు సమాజానికి ఎంతో అమూల్యం అని అంటున్న డాక్టర్ పత్తి హిమబిందు. గుంతకల్, జాతీయ డాక్టర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంతకల్‌లోని సరోజినీ నాయుడు మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్‌లో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ డే కేక్ కట్ చేసి వైద్యులను శాలువాలు, మొక్కలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమని, ప్రజల కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. అలాగే ప్రజలు క్షేమంగా ఉంటే మన అందరం సంతోషంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిట్‌నెస్ లేని బస్సులతో బడి పిల్లల ప్రాణాలతో చెలగాటం

పట్టించుకోని అధికారులు..
శేషం మహేంద్ర హెచ్చరికలే నిజమయ్యాయా.?
కదిరి సాధన స్కూల్ బస్సుకు బ్రేక్ ఫెయిల్..
తృటిలో తప్పిన భారీ ప్రమాదం
11 మంది విద్యార్థులు సురక్షితం..
నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం



**కదిరి,జూలై01.అక్షర టైమ్స్:-** ప్రైవేట్ పాఠశాలల బస్సుల భద్రతపై గతంలోనే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడంతో, చివరకు ప్రమాదం జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర అధికారులకు వినతిపత్రం అందజేసి హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో, ఆయన చెప్పిన హెచ్చరికలు నిజమయ్యాయని స్థానికులు అంటున్నారు. బుధవారం ఉదయం 7.50 గంటల సమయంలో కదిరి సాధన స్కూల్కు చెందిన బస్సు దేవరపల్లి -- విరమల్లయ్యగారిపల్లి సమీపంలో వెళ్తుండగా ఒక్కసారిగా బ్రేక్ ఫెయిల్ కావడంతో ప్రమాద పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో బస్సులో 11 మంది విద్యార్థులు ఉండగా, డ్రైవర్ అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తు విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ బస్సులో గొడ్డువెలగల, సాదాలవండ్లపల్లి, టీ.పెద్దతండా, దేవరపల్లి, నిరుకుట్లపల్లి, ముష్టిపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో బస్సు బ్రేకులు విఫలం కావడం తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు గురి చేసింది. విద్యార్థుల నుంచి ప్రతి సంవత్సరం భారీ మొత్తంలో రవాణా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం, బస్సుల నిర్వహణ, పిట్‌నెస్, భద్రతా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందే వాహనాల ఫిట్‌నెస్‌ను నిరంతరం పరిశీలించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేదే కాదని వారు అంటున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల బస్సుల పిట్‌నెస్, బ్రేక్ వ్యవస్థ, బీమా, అనుమతులు తదితర అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగకముందే హెచ్చరించినా పట్టించుకోలేదు ఇకనైనా అధికారులు మేల్కొని విద్యార్థుల ప్రాణాలకు భరోసా కల్పించాలి" అని శేషం మహేంద్ర పేర్కొన్నారు.


తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్ మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
17 Jun 2026 - Page 1

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు - విద్యాసంస్థల బస్సులపై కఠిన తనిఖీలు చేపట్టాలి

- ఆర్టీఓ కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర

**కదిరి,జూన్16.అక్షర టైమ్స్:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన బస్సుల భద్రతా ప్రమాణాలపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని కోరుతూ కదిరి ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్టిఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేషం మహేంద్ర మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ పరిధిలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులు విద్యార్థులను తరలిస్తున్నాయని, అయితే వాటిలో కొన్ని బస్సులు నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్నాయా లేదా అన్నదానిపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ప్రతి విద్యాసంస్థ బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్, చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్, జిపిఎస్ పరికరాలు, స్పీడ్ గవర్నర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్విప్‌మెంట్, అత్యవసర ద్వారం వంటి భద్రతా సదుపాయాలు ఉన్నాయా లేదా అనే అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే బస్సు డ్రైవర్లు, సిబ్బంది అర్హతలు, డ్రైవింగ్ లైసెన్సులు, పోలీస్ వెరిఫికేషన్ వివరాలను పరిశీలించాలని అన్నారు. విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత విద్యాసంస్థలతో పాటు రవాణా శాఖ అధికారులపై కూడా ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్టిఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి నియోజకవర్గ నాయకులు సిద్ధార్థ, జగన్మోహన్, సాయి ప్రదీప్, త్రిలోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవం







**బుక్కరాయ సముద్రం, జులై 01. అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం మండలం జంతులూరు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి పాల్గొనడం ఆనందాన్ని, గర్వాన్ని కలిగించింది.కరవుతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న అనంతపురం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ప్రతి జిల్లావాసికి గర్వకారణం. ఆ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అనంతపురం ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిన సందర్భం. ఈ విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాల్లో దేశంలోనే అత్యుత్తమ స్థాయికి చేరుకుని, నిరంతరం అభివృద్ధి చెందేందుకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి హాజరవ్వడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే... కానీ తొలి స్నాతకోత్సవం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. రాబోయే సంవత్సరాల్లో వేలాది మంది విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులవుతారు. అయితే తొలి బ్యాచ్‌కు దక్కిన గౌరవం, ఆ వారసత్వం ఎప్పటికీ ప్రత్యేకంగానే నిలుస్తుంది.ఈ చారిత్రాత్మక సందర్భంలో పట్టాలు అందుకున్న తొలి బ్యాచ్ విద్యార్థులందరికీ, స్వర్ణ పతక విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు. మీ విజయం మీ కుటుంబాలకు మాత్రమే కాదు, అనంతపురం జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికీ గర్వకారణం. మంత్రి నారా లోకేష్ యువతకు ఇచ్చిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకం. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువతగా కాకుండా, ఉద్యోగాలను సృష్టించే నాయకులుగా ఎదగాలని ఆయన ఇచ్చిన పిలుపు ప్రతి విద్యార్థికి మార్గదర్శకంగా నిలుస్తుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర--2047' లక్ష్యంతో విద్య, సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. యువత తమ ప్రతిభతో రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను.మరోసారి తొలి స్నాతకోత్సవంలో పట్టభద్రులైన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు. మీ భవిష్యత్తు విజయాలతో, సేవాభావంతో, స్ఫూర్తిదాయకమైన ప్రయాణంతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా ఎస్.పి పీ. జగదీశ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మరియు వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర సంఘం ఆధ్వర్యంలో దేవళ్ళ మురళి జన్మదిన వేడుకలు

## వడ్డెర జాతి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా: దేవళ్ళ మురళి



**అనంతపురం,జూలై01.అక్షర టైమ్స్:-** అనంతపురం నగరంలోని తన స్వగృహంలో వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, యువకులు, కుల బాంధవులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గజమాలతో ఘనంగా సత్కరించి, భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. దేవళ్ళ మురళి వడ్డెర సమాజం కోసం ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. వడ్డెరల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సమాజ అభివృద్ధికి పాటుపడడంలో, యువతకు ప్రోత్సాహం అందించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. వడ్డెర జాతికి ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఇంకా ఎక్కువ సేవ చేయాలని ఆకాంక్షించారు.దేవళ్ళ మురళి మాట్లాడుతూ, తనకు లభిస్తున్న గౌరవం, ఆదరణ అంతా వడ్డెర జాతి కుల బాంధవుల ప్రేమ, ఆశీస్సుల ఫలితమేనని అన్నారు. తనపై నమ్మకం ఉంచి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. వడ్డెర జాతి హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతానని, సమాజానికి తన శక్తిమేర సేవ చేస్తానని స్పష్టం చేశారు. తన జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మీ అందరి ఆశీస్సులు, సహకారంతో వడ్డెర సమాజ అభ్యున్నతి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని దేవళ్ళ మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న, గుంతకల్ మునిస్వామి , జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, ఆకులేడు వడ్డే గంగ, వడ్డే నరేష్, వడ్డే బ్రహ్మయ్య, కోటాలపల్లి నాగేష్ , సుబ్బరాయుడు, వెంకటరాముడు , హర్షవర్ధన, గోవిందు, శ్రీనివాసులు, పర్వతయ, బ్రహ్మయ్య, ఆదినారాయణ, లక్ష్మన్న, విష్ణు, రోటరీ పురం రవి, కిష్ట , వడ్డర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఎస్బిఐ 71వ బ్యాంకు దినోత్సవ వేడుకలు

## బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వర వర్ధన్



**ధర్మవరం,జులై01.అక్షర టైమ్స్:-** పట్టణములోని ప్రధాన శాఖ ఎస్బిఐ తో పాటు పట్టణంలోని పలు ఎస్బిఐ బ్రాంచ్లు ఘనంగా 71వ బ్యాంకు దినోత్సవం వేడుకలను నిర్వహించుకున్నారు.టౌన్ బ్రాంచ్ లో ఎస్బిఐ మేనేజర్ ఉమామహేశ్వర వర్ధన్, గోపాల్ నాయక్, తదితర బ్యాంకు సిబ్బంది, ఖాతాదారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ ఖాతాదారులను ఘనంగా సన్మానించారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలోని 200 మంది రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. తదుపరి మేనేజర్ మాట్లాడుతూ ఎస్ బి ఐ బ్యాంకు ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టి వారి జీవనోపాధిలో కీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. ఎస్బిఐ వారసత్వాన్ని గౌరవిస్తూ నూతన లక్ష్యంతో అచంచలమైన నిబద్ధతతో శాశ్వతమైన గర్వంతో బ్యాంకును ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. నా బ్యాంకులో వినియోగ దారుడిని మా సేవలో భాగంగా చూస్తున్నామని, టెక్నాలజీ తో కూడిన సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి భారతీయుడకు బ్యాంకర్ ఆఫ్ ఛాయిసుగా నిలవాలన్న ఎస్బిఐ వాగ్దానానికి ప్రతి సంభాషణ నిజమైన ప్రతిబింబంగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు. బ్యాంకు సమగ్రతకు అప్రమత్తమైన సంరక్షరిగా తమ ఉద్యోగులు నిలుస్తున్నారని తెలిపారు. మున్ముందు ఎస్బిఐ కు, ఖాతాదారులకు మరిన్ని సేవలను అందిస్తామని వారు భరోసా కల్పించారు. ఎదుగుదల సామర్థ్యాలతో నిరంతరం పెట్టుబడిలా ఉంటూ ఉత్తమ లక్ష్యాన్ని సాధించే దిశలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజిత, ఫణి కుమార్ రెడ్డి, ప్రవీణ్, భాస్కర్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ

## ప్రతి ఇంటికీ భరోసా, ప్రతి కుటుంబానికి అండ ఇదే ఎన్డీఏ పాలన

## పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం

## అర్హులందరికీ పింఛన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం : హరీష్ బాబు





**ధర్మవరం,జూలై01.అక్షర టైమ్స్:-** రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం బుధవారం ధర్మవరం పట్టణంలోని పై కాలనీలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, కూటమి నాయకులతో కలిసి పాల్గొని ఇంటింటికీ వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీ అనంతరం హరీష్ బాబు లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పలువురు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు మరియు ఇతర అర్హుల జీవన భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి సమాంతరంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని హరీష్ బాబు స్పష్టం చేశారు. పింఛన్ లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వారి ఇళ్ల వద్దకే సేవలు చేరేలా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలవుతున్నాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు రమేష్, పులకుంటల మహేష్, కొండమీద రాయుడు, నాగమణి, శ్రీరాములు, రాజు, ముకుంద, మంజు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రమేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా 'అనంత'లో భారీ బైక్ ర్యాలీ

## అట్టహాసంగా వైసీపీ నేత రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

## 'అనంత'లో భారీ బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరాలు

## రాష్ట్రవ్యాప్తంగా జన్మదిన వేడుకలు

## అన్నదానాలు, పండ్లు పంపిణీ కార్యక్రమాలు





**అనంతపురం,జులై01.అక్షర టైమ్స్:-** వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ నేత రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. రమేష్ గౌడ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించారు. బీసీ రమేష్ గౌడ్ అందుబాటులో లేకపోయినా.. ఆయన అభిమానులు, వైసీపీ శ్రేణులు, యువకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతపురం నగరంలోని ఏ7 కన్వర్షన్ హాలులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రమేష్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**హోరెత్తిన బైక్ ర్యాలీ :**

రమేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని యువత భారీ బైక్ ర్యాలీని నిర్వహించింది. వందలాది బైక్‌లతో యువకులు జై జగన్, జై రమేష్ గౌడ్ అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ నగరంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. జగన్, రమేష్ గౌడ్ చిత్రపటంతో అభిమానులు ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లాపరిషత్‌లోని దివంగత నేత వైఎసఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు యువత రక్తదానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పేదలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో రోగులకు, వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి రమేష్ గౌడ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే అనంతపురంతోపాటు కళ్యాణదుర్గం, రాయదుర్గం, ధర్మవరం, హిందూపురం తదితర ప్రాంతాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రమేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఆయా ప్రదేశాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.బి.భాస్కర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవకుమార్, నగర అధ్యక్షులు భరత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కురుగుంట మనోజ్ కుమార్, రాజశేఖర్ కురువ, ప్రవీణ్, శైలేష్, చరణ్, ఈడిగ సంఘం పెద్దలు పాలచర్ల ఆదినారాయణప్ప, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్, రేణుక ఎల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మోహన్ గౌడ్, శ్యాంబాబు, నక్కల చంద్ర, నమల్లికార్జున, ఈశ్వరయ్య, శివానంద, చిన్నరాయుడు, బలరాముడు, వరుణ్, మధు, ఎస్సీ జనసంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, సాకే కుళ్లాయప్ప, రాంప్రసాద్, నిడిగల్లు ధను, మేకల రమేష్, పెద్దన్న, సాయి, వైసీపీ నాయకులు లబ్బే రాఘవ, తాడిమర్రి నరేంద్ర, అంకె తేజ, హేమ కిరణ్, చంద్రశేఖర్ యాదవ్, సిద్దు, మోహన్, గణేష్, వంశి, బాలాజీ, ఇమ్రాన్, సుహేల్, దూదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ అందుబాటులో లేకపోయినప్పటికీ.. ఫోన్ ద్వారా మాట్లాడారు. తనపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న వైసీపీ కుటుంబ సభ్యులకు, యువతకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీరిచ్చిన ఈ ఉత్సాహంతో భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.ఝ

